
అంజన్‌కుమార్‌యాదవ్‌కు మద్దతు ప్రకటిస్తున్న జనసమితి నాయకులు


బాగ్‌లింగంపల్లిలో గెలిపించాలని ఇంటింటి ప్రచారం

కేసీఆర్ చేసింది దొంగ ఉద్యమం

పార్లమెంటులో నేనే అసలైన ఉద్యమం చేశా

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్

ముషీరాబాద్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కేసీఆర్ చేసింది దొంగ ఉద్యమం అని..తానే పార్లమెంటులో అసలైన తెలంగాణ ఉద్యమాన్ని చేసి పార్లమెంటులో తెలంగాణ బిల్లు పెట్టించానని ముషీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి అంజన్‌కుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం రాత్రి రాంనగర్ చౌరస్తాలో జరిగిన బహిరంగ సభలో బీజేపీకి రాజీనామా చేసిన ప్రఫుల్ రాంరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జరిగిన సభకు హాజరైన అంజన్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ కేసీఆర్, ఆయన కుటుంబం పైన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. హరీష్‌రావు దగ్గరే లక్షల కోట్లు ఉంటే కేసీఆర్, కేటీఆర్, కవితల దగ్గర ఎన్ని వేల కోట్లు ఉండాలని ప్రశ్నించారు. రెండు దఫాలుగా పార్లమెంటులో సభ్యుడిగా ఉన్న తాను ముషీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశానని తెలిపారు. ప్రస్తుతం ఉన్న పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ముషీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ఎంత ఖర్చు చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీది త్యాగాల చరిత్ర ఉన్న పార్టీ అని కొనియాడారు. నాగార్జునసాగర్ లాంటి ఎన్నో ప్రాజెక్టులను కాంగ్రెస్ పార్టీ నిర్మించిందని, కాళేశ్వరం లాంటి ప్రాజెక్టు నిర్మించిన కేసీఆర్ ప్రభుత్వం మూడు సంవత్సరాలకే కుంగిపోయిందని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ పథకాలకు తాను గ్యారెంటీ అని స్పష్టం చేశారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు అనిల్‌కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు ఆర్.కల్పనయాదవ్, వాజీద్‌హుస్సేన్, వీడి కృష్ణ, మేడి సురేష్, అంజద్ హుస్సేన్, జాన్ కెనడి, నర్సింగ్‌రావు, అభిషేక్ కెనడిలతో పాటు భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


అంజన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న ప్రఫుల్‌రాంరెడ్డి

అంజన్ కుమార్‌ను గెలిపిద్దాం

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ముషీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్ యాదవ్‌ను గెలిపించాలని కోరుతూ శుక్రవారం బాగ్‌లింగంపల్లిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అంజన్‌కుమార్ కూతురు డాక్టర్ అనూప యాదవ్, కోడళ్లు దేవిక యాదవ్, అనితయాదవ్‌లతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిని కలిసిన టీజేఎస్ నేతలు

ముషీరాబాద్: ముషీరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్‌యాదవ్‌కు తెలంగాణ జనసమితి పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. తెలంగాణ జనసమితి ముషీరాబాద్ ఇన్‌చార్జ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఎం.నర్సయ్య ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం గోల్కొండ క్రాస్ రోడ్స్‌లోని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయంలో అంజన్‌కుమార్‌యాదవ్‌ను కలిసి తమ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎం.నర్సయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంకుశ కుటుంబ పాలన అంతం కోసం కాంగ్రెస్ పార్టీకి జన సమితి మద్దతు ఇస్తోందని వెల్లడించారు. అంజన్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో కూడా జనసమితి తన గెలుపు కోసం పని చేసిందని ఈ సారి కూడా జన సమితి తమకు మద్దతు తెలియజేయడం అభినందనీయమన్నారు.

మంచి ఆలోచనలే విజయానికి సోపానాలు

● రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి


సెమినార్ సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి

కాచిగూడ: ఆత్మవిశ్వాసంతో కూడిన మంచి ఆలోచనలే విజయానికి సోపానాలుగా నిలుస్తాయని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి అన్నారు. తెలంగాణ ఉన్నత విద్యామండలి సహకారంతో తెలంగాణ యువతి మండలి, శ్యామలదేవి మహిళ డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో శుక్రవారం బర్కత్‌పురలో 'డిజిటల్ పేమెంట్స్ సిస్టమ్ – ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్' అనే అంశంపై నిర్వహించిన నేషనల్ సెమినార్‌ను ఆయన ప్రారంభించారు. విద్యార్థి దశలో తమకు ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకొని ఎదురయ్యే అవరోధాలను అధిగమించి విజయాలు సాధించేందుకు సిద్ధం కావాలన్నారు. ఈ సందర్భంగా సెమినార్ సావనీర్‌ను ఆయన ఆవిష్కరించారు. తెలంగాణ మహిళ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.విద్యులత, కాలేజ్ కరస్పాండెంట్ డాక్టర్ డి.వసుంధర, ప్రిన్సిపల్ బి.లావణ్య కుమారి పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థి ఇంటింటి ప్రచారం


ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్న బీజేపీ అభ్యర్థి పూసరాజు

కవాడిగూడ: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరిస్తూ, ముషీరాబాద్ నియోజకవర్గంలో బీజేపీ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ముషీరాబాద్ బీజేపీ అభ్యర్థి పూసరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం బీజేపీ కవాడిగూడ డివిజన్ అధ్యక్షుడు మహేందర్‌బాబు ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని పూల్‌బాగ్–1, 2, గంగానగర్, అరవింద్‌నగర్‌కాలనీ, ఎస్‌బిహెచ్‌కాలని, న్యూ అంబేద్కర్‌నగర్‌లలో బీజేపీ అభ్యర్థి పూసరాజు, కవాడిగూడ డివిజన్ కార్పొరేటర్ జి. రచన శ్రీతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర నాయకులు జి. వెంకటేష్, పరిమళ్‌కుమార్, ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎంసీ మహేందర్‌బాబు, ఏ.ప్రభాకర్ గంగపుత్ర, కేశవరాజు తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ ప్రచారం ప్రారంభం



చిక్కడపల్లి: బీఎస్‌ఎన్‌ఎల్ పెన్షనర్ల కోసం డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ ప్రచారాన్ని భారత కమ్యూనికేషన్ శాఖ జాయింట్ కంట్రోలర్ సీఎం సంపర్, అసిస్టెంట్ కంట్రోలర్ కె.ప్రతిమ శుక్రవారం అశోక్‌నగర్‌లోని బీఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా అనేకమంది బీఎస్‌ఎన్‌ఎల్ పెన్షనర్లు ఈ జీవన ప్రమాణ సర్టిఫికెట్ ప్రోగ్రామ్‌లో తమ పేర్లు నమోదు చేసుకున్నారు.

జైన్ మందిర్‌లో ప్రత్యేక పూజలు



కాచిగూడ: కాచిగూడలోని జైన్ మందిర్‌ను ముంబయ్ పార్లమెంట్ సభ్యుడు మనోజ్ కోటక్ జీ శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మనోజ్ కోటక్ జీని కాచి జైన్ సమాజ్ ప్రతినిధులు దినేష్‌గోసార్, ప్రేమ్‌జీ, ఘన్ శ్యామ్, ఎ.సూర్యప్రకాష్ సింగ్, శ్రీధర్ లోకండే తదితరులు సత్కరించారు.


కోటిదీపోత్సవంలో శివతాండవ నృత్యం

కనుల పండువగా శ్రీ కాళహస్తీశ్వర స్వామి కల్యాణోత్సవం

కవాడిగూడ: కార్తీకమాసాన్ని పురస్కరించుకొని నగరంలోని ఎన్టీఆర్ స్టేడియంలో తలపెట్టిన కోటి దీపోత్సవాన్ని నాలుగో రోజు శుక్రవారం రాత్రి అత్యంత వైభవంగా నిర్వహించారు. రచన టెలివిజన్, భక్తిటీవీ సంయుక్త ఆధ్వర్యంలో కోటిదీపోత్సవం నిర్వహకులు తుమ్మల నరేంద్ర చౌదరి, రమాదేవి దంపతుల నేతృత్వంలో జరుగుతున్న ఈ కోటి దీపోత్సవంలో వందలాది మంది భక్తులు హాజరై కోటిదీపాంతలను వెలిగించారు. దీంతో ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణమంతా భక్తజనసందోహంతో కిటకిటలాడింది. శ్రీ కాళహస్తీశ్వరస్వామి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి కళ్యాణం, మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి ఎస్. రాజేశ్వర్ రావు హాజరై పూజలు చేశారు.


తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాజేశ్వరావు దంపతులు

ఘనంగా అన్నకోటి

రాంగోపాల్‌పేట్: సికింద్రాబాద్ జనరల్‌బజార్‌లోని లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో శుక్రవారం అన్నకోటి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది కార్తీక మా సంలో వచ్చే శుద్ధ పంచమి రోజు అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం అన్నకోటి కార్యక్రమం నిర్వహించారు. ప్రసాదాన్ని నైవేద్యంగా స్వామివారికి సమర్పించిన అనంతరం భక్తులకు పంచిపెట్టారు. బీజేపీ సనత్‌నగర్ అభ్యర్థి మర్రి శశిధర్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి ప్రసాదాలు స్వీకరించారు. అనువంశిక ధర్మకర్తలు గుమిడెల్లి శ్రీనివాస్, రవీందర్, నర్సింగ్‌రావు, దయానంద్‌రావు పాల్గొన్నారు.



నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: టీఎస్‌సీపీడీసీఎల్– 11కేవీ ఆజామ్‌బాద్ డివిజన్ పరిధిలో విద్యుత్ మరమ్మత్తుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏడిఈ విజయభాస్కర్ తెలిపారు. వైఎంసీఏ ఫీడర్ పరిధిలో రెడ్డి గర్ల్స్ హాస్టల్, స్కిల్ అపార్ట్‌మెంట్, అవంతి అపార్ట్‌మెంట్, విఠల్‌వాడీ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు.

నేడు మల్లిగే కన్నడ డ్రామా

కాచిగూడ: కన్నడ నాట్య రాగ, కర్ణాటక సాహిత్య మందిర్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీన శనివారం సాయంత్రం 6 గంటలకు రవీంద్రభారతిలో మల్లిగే కన్నడ డ్రామా ఉంటుందని కాచిగూడ లోని కర్ణాటక సాహిత్య మందిర్ కార్యదర్శి నర్సింహ్మా మూర్తి తెలిపారు. ఈనెల 19వ తేదీన ఆదివారం సాయంత్రం 6 గంటలకు కాచిగూడ లోని కర్ణాటక సాహిత్య మందిర్‌లో రాగ గీతాలు సంగీత కార్యక్రమం ఉంటుందన్నారు. సంగీత అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికలు నిర్వహించాలి

కాచిగూడ: తెలంగాణలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఈవీఎంలతో కాకుండా బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ ఎన్నికల కమీషన్‌ను డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఈవీఎంలను టాంపరింగ్ చేసి గెలవడానికి బీజేపీ చేస్తోందని ఆయన ఆరోపించారు. ఈవీఎంల టాంపరింగ్ చేసేందుకు బీజేపీ నేతలు, కేంద్రమంత్రులు అమిత్‌షా, జి.కిషన్‌రెడ్డిలు నేతృత్వం వహిస్తున్నారని ఆయన విమర్శించారు.

కార్తీకమాస పూజలు

చిక్కడపల్లి: వివేక్‌నగర్‌లోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో కార్తీకమాస ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఆలయంలో ఆవరణలోని శివాలయంలో శుక్రవారం శివుడికి ఆలయ పూజారులు, వేద పండితులు ప్రత్యేక అభిషేకాలు, క్షీరాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు శివపురాణం ప్రవచనం చేసారు. ఈవో మాచల దేవనాథం, ఆలయ పునర్నిర్మాణ కమిటి ఛైర్మన్ బాసాని పద్మసూర్యప్రకాష్, ఎస్‌బీవీఎస్ ఆచార్యులు, ఆలయ కమిటి సభ్యులు డాక్టర్ జీకే రమణ, మురికి గణేష్, డాక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సంగీత కచేరి


ఆల్బమ్ ఆవిష్కరిస్తున్న అతిథులు

చిక్కడపల్లి: అన్నమయ్య కీర్తనల ఆలాపన కార్యక్రమం శ్రోతలను భక్తిసాగరంలో ముంచెత్తింది. సంకీర్తనారాధన సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం త్యాగరాయగానసభలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ అధినేత మామిడాల శ్రీదేవి, గాయకులు, టి.గోవిందరావు, నాగమణి, సరోజ, అన్నపూర్ణ, లక్ష్మిదేవి, రమాదేవి, లక్ష్మి, విజయలక్ష్మి, మంజుల, రాజమణి, భ్రమరాంబిక, రాజ్యం, కరుణ, శ్యామల, జ్యోతి, విజయ, శ్వేత, భావళిక, అనన్య, సుశాన్విక అన్నమయ్య కీర్తనలు ఆలపించారు. అనంతరం భక్తి పాటల ఆల్బం ఆవిష్కరించారు.

డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యం

ముషీరాబాద్: డబుల్ ఇంజిన్‌సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం ముషీరాబాద్‌లోని మహ్మదీయ హాల్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో మూడు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా వాటిని భర్తీ చేయకుండా యువత జీవితాలతో సీఎం కేసిఆర్ చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అవినీతి కుంభకోణాలకు ఆపల్పడుతూ నెహ్రూ కుటుంబ సంక్షేమమే దేశ సంక్షేమంగా భావిస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌కు గుణపాఠం చెప్పేందుకు యువత నడుం బిగించి తమ ఓటు హక్కుతో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.


సూర్యనగర్‌లో ముఠా గోపాల్‌ను గజమాలతో సత్కరిస్తున్న స్థానికులు


అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి ముఠాగోపాల్

ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

● ముషీరాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ముషీరాబాద్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు ఓటర్లు బ్రహ్మరథం పడుతున్నారు. శుక్రవారం రాంనగర్ డివిజన్‌లోని సూర్యనగర్, నేతాజీనగర్ తదితర ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు ముఠా గోపాల్‌ను గజమాలతో సత్కరించడంతో పాటు మహిళలు హారతులు పట్టి రాఖీలు కడుతున్నారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ తాను ఇచ్చిన హామీలను ఐదేళ్ల కాలంలో పూర్తి చేశానని మరోసారి గెలిపిస్తే నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్‌ను గెలిపిస్తామని ముషీరాబాద్ దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం పేర్కొంది. శుక్రవారం ముషీరాబాద్‌లోని కషిష్ ఫంక్షన్‌హాల్‌లో దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది.


దివ్యాంగుల సమ్మేళనానికి హాజరైన ఎమ్మెల్యే ముఠా గోపాల్, ముఠా జైసింహ తదితరులు

అంబర్‌పేట అనంతనగర్ కాలనీలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రోహిణ్ రెడ్డి



ఆరు గ్యారంటీలతో అందరికీ లబ్ధి

● అంబర్‌పేట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రోహిణ్ రెడ్డి
● నియోజకవర్గ వ్యాప్తంగా జోరుగా ప్రచారం

అంబర్‌పేట్: అంబర్‌పేట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రాబోతుందని ఆ పార్టీ అభ్యర్థి డాక్టర్ సి.రోహిణ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం అంబర్‌పేట డివిజన్‌లోని మున్సిపల్ కాలనీ, గాంధీ చౌరస్తా, అనంతరామ్ నగర్ కాలనీ, సీపీఎల్ రోడ్ తదితర ప్రాంతాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఓటర్లను కలుస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలతో ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరేలా చూస్తానని హామీ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు ఊహించని రీతిలో మద్దతు పెరుగుతోందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. నియోజకవర్గంలో పార్టీ నేతలు, కార్యకర్తలు స్వచ్ఛందంగా తనకు మద్దతుగా నిలుస్తున్నారని ఆయన చెప్పారు. ఇతర పార్టీల విధానాలు నచ్చక తమ పార్టీకి ఆకర్షితులై వస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలం రోజు రోజుకూ పెరుగుతోందన్నారు. ప్రచారంలో మాజీ కార్పొరేటర్ పులి జగన్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

మరోసారి ఆశీర్వదించండి : కాలేరు వెంకటేష్

అంబర్‌పేట్: నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ విజయం ఖాయమని ఆ పార్టీ అభ్యర్థి కాలేరు వెంకటేష్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం అంబర్‌పేట డివిజన్ పరిధిలో స్థానిక బీఆర్‌ఎస్ కార్పొరేటర్ విజయకుమార్‌గౌడ్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమా పథకాలు దాదాపు ప్రతి ఇంటికి చేరాయని ఆయన అన్నారు. మారోమారు ఆశీర్వదీస్తే సంక్షేమా పథకాలు రెట్టింపు చేస్తామని హామి ఇచ్చారు.


మంత్రి హరీష్ రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న వనం రమేష్, మాలతి దంపతులు

బీఆర్‌ఎస్‌లో చేరిన మాజీ కార్పొరేటర్ వనం దంపతులు

నల్లకుంట : మాజీ కార్పొరేటర్, బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు వనం రమే ష్, మాలతి దంపతులు బీజేపీ కి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. శుక్రవారం అంబ ర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్ రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరిద్దరికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన హరీష్ రావు మా ట్లాడారు. బీఆర్‌ఎస్ నాయకుడు పులిజాల గెల్వయ్య పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్